RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 354 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 13 గురువారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ

- వారి స్వేదం, కష్టమే రాష్ట్రాన్ని పోషిస్తోంది
- సమ్మిళిత వృద్ధి.. సాంకేతిక నాయకత్వం.. ఇదే ప్రభుత్వ విజన్
- రూ.లక్ష కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
- బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి బిల్లు
- అసెంబ్లీ ఉభయసభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్, మార్చి 12 (విజయక్రాంతి): అన్నదాతలే తెలంగాణ ఆత్మ అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభివర్ణించా రు. రైతుల స్వేదం, కష్టం రాష్ట్ర ప్రజలను పోషిస్తోందని, వారిని ప్రోత్సహించి, సాధికారతను కల్పించడమే తమ నైతిక కర్తవ్యమని తెలిపారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి శాసనసభలో గవర్నర్ ప్రసంగిచారు. బడ్జెట్ అంటే కేవలం అంకెల కూర్పు కాదని, అది రాష్ట్ర విజన్‌కు ప్రతిబింబమన్నారు. ప్రభుత్వ పాలసీలు, కార్య క్రమాలు, సంక్షేమ చర్యలను తెలియజేసే ఒక ఆర్థిక నమూనా అన్నారు. తెలంగాణ ప్రస్తుతం పురోగమించడమే కాదని, అది దాని స్వరూపాన్ని మార్చుకుంటున్నదని చెప్పారు. యువత, రైతులు, మహి ళలు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభిప్రాయాలు ప్రతిబింబించే దిశగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. "సమ్మిళిత వృద్ధి, సాంకేతిక నాయకత్వం, స్థిరమైన అభివృద్ధే విజన్‌గా తెలంగాణ ముందుకెళ్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభు త్వ సంకల్పం దృఢమైనది. ప్రవేశపెట్టిన ప్రతీ కార్యక్రమం ప్రజా సాధికారత కోసం ఉద్దేశించింది. ప్రతిపౌరుడి సాధికారతకు మా ప్రభు త్వం కట్టుబడి ఉంది." అని పేర్కొన్నారు.

### వ్యవసాయ రంగం పటిష్ఠం

రైతులకు అండగా ఉండేందుకు 22.35లక్షల మందికి రూ.20.61వేల కోట్ల రుణమా ఫీ చేసినట్లు గవర్నర్ తెలిపారు. రైతుభరోసా కింద రైతులకు నేరుగా రూ.12వేలను అందిస్తున్నామన్నారు. ఇంకా ఎన్నో పథకాలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగాన్ని పటిష్ఠ పర్చేందుకు తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉ త్ప త్తి రికార్డుతో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించిందన్నారు.

### తెలంగాణ ఓ భావోద్వేగం

తెలంగాణ అనేది ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, అది ఒక భావోద్వేగమని గవర్నర్ అన్నారు. తెలంగాణకు చెందిన గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి వంటి గొప్ప వ్యక్తులను గుర్తించి గౌరవిస్తోందన్నారు. "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.." అనే తెలంగాణ గేయం.. రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడంతోపాటు భవిష్యత్ కోసం స్ఫూర్తిని నింపుతోందన్నారు.

### మహాలక్ష్మి గేమ్‌ఛేంజర్

తమ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్ వంటిదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు మహిళలకు రూ.5005కోట్ల ఆదా అయినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఆమోదించిన ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా రూ.లక్ష కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తలను త యారుచేస్తున్నట్లు చెప్పారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందేలా చూడటమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో ఫలితాల ఆధారంగా బీసీల కోసం 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత



కల్పించడానికి తమ సర్కారు ఒక బిల్లును ప్రతిపాదించినట్లు చెప్పారు. అలాగే, ఎస్సీ వర్గీకరణ కోసం ఒక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుందన్నారు. పారిశ్రామిక వృద్ధి, సర్వీసుల రంగ విస్తరణకు తెలంగాణ గమ్యస్థానంగా రూపొందు తున్నదన్నారు. స్థిర మైన ఇంధన సామర్థ్యంలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందు కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే దశకంలో సౌర, పవన, ఇంధన నిల్వలను పెంచడానికి ప్రభు త్వం ప్రణాళిక రూపొందించిందన్నారు.

### విద్య, వైద్యానికి పెద్దపీట

తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసినట్లు గవర్నర్ వెల్లడించారు. విద్యార్థులకు సాయం చేయడా నికి 40శాతం డైట్ చార్జీలు, 200 శా తం కాస్మెటిక్ చార్జీలను పెంచామన్నా రు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇండిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌లను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.

# ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషానీ!

- రాష్ట్రానికి కేసీఆర్ వారసత్వంగా ఇచ్చింది ఆర్థిక క్యాన్సరే!
- వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా
- ప్రైవేట్ విద్యాసంస్థలతో ప్రభుత్వ విద్యాసంస్థలు పోటీపడాలి
- జేఎల్‌గా ఎంపికైన 1,532 మందికి నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మిగిలేది 550 కోట్లు.. అందులోనే..

*రాష్ట్రానికి ప్రతినెలా రూ.18,500 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అందులో రూ.6,500 కోట్లు జీతాలు, పెన్షన్లు ఇతర ఖర్చులకు పోతున్నాయి. మరో రూ.6,500 కోట్లు అయ్యగారు (కేసీఆర్) చేసిన అప్పులు, తప్పులకు వడ్డీలు కడుతున్నా. ఇదీ కేసీఆర్ నాకు ఇచ్చిన నజరానా!. రూ.18,500 కోట్లలో ఇంకా మిగిలిన రూ.550 కోట్లు రైతు భరోసా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం లాంటి 25 నుంచి 30 సంక్షేమ పథకాలు నడపాలి. ఇందులోంచే కాళేశ్వరం మరమ్మతులు, ఇతర పథకాలు, ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేయాలి.*

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 12 (నగరనిజం): రాష్ట్రానికి కేసీఆర్ వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతినెలా రూ.6,500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకే సరిపోతుందని ఆయ న చెప్పారు. కేసీఆర్ రాష్ట్రానికి ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని, రాష్ట్ర ఆర్థికపరిస్థితి అలానే ఉందన్నారు. వాస్తవాలను దాచిపెట్టడం ఎందుకని తాను వాస్తవాలు చెబు తుంటే దిగిపో అని అంటున్నారని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం కొలువుల పండు గ పేరిట జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి నియామక పత్రా లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది మీకు కేవలం ఉద్యో గం మాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైందన్నారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో చిత్తశుద్ధి చూపలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో నిరుద్యోగుల కృషి, పట్టుదల ఉందన్నారు. ప్రజాప్రభు త్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 57,946 ఉద్యోగాలను భర్తీ చేశామ న్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల ఉద్యోగాలు ఊడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలొ స్తాయని తాను ఆనాడే పిలుపునిచ్చానన్నారు. రాష్ట్ర అభివృద్ధికి లెక్చరర్లు తోడ్ప డాలని పిలుపునిచ్చారు.

### రూ.22 వేల కోట్లు కావాలి..

గత పదేళ్లలో ఏనాడైనా ఒకటో తారీఖున ఉద్యోగాలకు జీతాలు పడ్డాయా? అని సీఎం ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ తారీఖునే జీతాలు వేస్తున్నామన్నారు. ఈనెల కూడా ఆర్బీఐ నుంచి రూ.4 వేల కోట్లు తీసుకొచ్చి ఉద్యోగుల ఖాతాల్లో వేసినట్లు ఆయన చెప్పారు. ఉద్యోగులకు సంబంధించిన డీఏ, పీఆర్సీ లాంటి చిన్న చిన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రానికి ప్రతినెలా రూ.18 వేల నుంచి రూ.18,500 కోట్లు ఆదాయం వస్తుందని, అయితే అందులో రూ.6,500 కోట్లు జీతాలు, పెన్షన్లు ఇతర ఖర్చులకు పోతున్నాయన్నారు. మరో రూ.6,500 కోట్లు అయ్యగారు (కేసీఆర్) చేసిన అప్పులు, తప్పులకు వడ్డీలు కడుతున్నానని, ఇది కేసీఆర్ నాకు ఇచ్చిన నజరానా అని విమర్శించారు. 'రూ.18,500 కోట్లలో ఇంకా మిగిలిన రూ.550 కోట్లతో రైతు భరోసా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి 25 నుంచి 30 సంక్షేమ పథకాలకు పోతాయి. పైగా ఇందులోంచే కాళేశ్వరం మరమ్మతులు, ఇతర పథకాలు, ప్రాజెక్టులు నిధులు ఖర్చు చేయాలి. రాష్ట్రా న్ని సజావుగా

2

# జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం





నగర నిజం, రంగారెడ్డి జిల్లా : తుర్కయంజాల్ ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన విశాలాంధ్ర దినపత్రిక రిపోర్టర్ సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రిపోర్టర్ సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబానికి రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. తుర్కయంజాల్ లోని నివాసంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను లక్ష్మారెడ్డి పరామర్శించారు. తాము ఉన్నామని వారికి కుటుంబానికి భరోసా కల్పించారు. ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు కొత్త కురుమ శివకుమార్, మున్సిపల్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి మర్రి మహేందర్ రెడ్డి , కంబాలపల్లి ధన్ రాజ్, మర్రి సామ భీంరెడ్డి, నారని శేఖర్ గౌడ్, బొగ్గు శ్రీను, గుడ్ల అర్జున్, బీజేపీ నాయకులు కందాల బలదేవ రెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ

- ఏప్రిల్ 1 నుంచి జిల్లాల్లో సదస్సులు.. ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు
- మే 4న రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సు.. 15న జిల్లా కేంద్రాల్లో నిరసన
- జూన్ 9న మహాధర్నా

హైదరాబాద్, మార్చి 12 (నగరనిజం): దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు విడుతలవారీగా ఉద్యమ బాట చేపట్టనున్నారు. ఈ మేరకు ఉద్యమ కార్యాచరణను తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్ష నర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (తెలంగాణ ఉద్యోగుల జేఏసీ) ప్రకటించింది.



# ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషానీ!

నడపాలంటే రూ. నెలకు రూ.22 వేల కోట్లు అవసరం' అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ఊపర్ షేర్వానీ, అందర్ పరేషానీలాగా రాష్ట్ర పరిస్థితి ఉందన్నారు. తాను ఒక్క రూపాయి లెక్క కూడా దాచిపెట్టడంలేదని, కష్టమైన.. నష్టమైనా నిజమే చెబుతున్నానన్నారు.

**ప్రైవేట్‌తో మనం పోటీ పడలేమా?**

ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించి విద్యాశాఖను ప్రక్షాళన చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరమని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే విద్య ప్రమాణాలు పెంచేందుకు మీరంతా ఒక భావోద్వేగంతో విధులు నిర్వర్తించాలని నూతనంగా ఎంపికైన అధ్యాపకు లకు పిలుపునిచ్చారు.

విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మూలాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపైన ప్రభుత్వం ఏడాదికి రూ.90 వేల వరకు ఖర్చు చేస్తుంటే, ప్రైవేట్ విద్యార్థిపై చేసే ఖర్చు రూ.30 వేల వరకేనని అన్నారు. ఇప్పటి వరకు 57,946 ఉద్యోగ నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తీరుతో విద్యాశాఖలో రాష్ట్రం చిట్టచివరి రెండుమూడు స్థానాల్లో ఉందన్నారు.

**రాణించాలంటే నైపుణ్యముండాలి..**

ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11,000 కోట్లు కేటాయించామన్నారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు.క్రికెట్‌లో రాణించిన సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చా మన్నారు. బాక్సింగ్‌లో రాణించిన నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. పారాలింపిక్స్‌లో రాణించిన దీప్తి జీవాంజీకి ఇంటి స్థలంతో పాటు ఉద్యోగం ఇచ్చామన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్య, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి, అధికారులు జయప్రదాబాయి పాల్గొన్నారు.

**పదేళ్లు ఉండి పది నెలల్లో దిగిపో అంటున్నారు**

కొంతమంది స్ట్రేచర్.. స్ట్రేచర్.. అని మాట్లాడుతున్నారన్నారు. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచ్చర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారన్నారు. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా? అని అంటున్నారన్నారు. వాస్తవా న్ని ఎన్నాళ్ళు దాచిపెడతారు? అని ప్రశ్నించారు.తాను వాస్తవాలు చెబుతుంటే కుర్చీ నుంచి దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అబద్ధాల ప్రాతిప దికన తాను రాష్ట్రాన్ని నడప నన్నారు. వాస్తవాలు పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

తాను వాస్తవా లు, ఉన్నది ఉన్నట్లు చెప్పే ఈ స్థాయికి వచ్చానన్నారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును సరిగా కట్టలేదని, అది కాళేశ్వరం కాదని కూలేశ్వరమన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయలేకపోయారని, అక్కడ ప్రమాదం జరిగితే అదేపనిగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ

టీఎన్జీవో భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన టీజేఏసీ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఉద్యమ కార్యాచరణను టీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ప్రకటించారు.తొలుత జిల్లాల్లో సదస్సులు నిర్వహించి, ఎమ్మెల్యేలకు తమ సమస్యలపై వినతిపత్రాలను అందజేస్తామని చెప్పారు. ఏప్రిల్ 1 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మే 4న రాష్ట్ర స్థాయి ఉద్యో గ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 15న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టి, జూన్ 9న రాష్ట్ర స్థాయి మహాధర్నాను నిర్వహిస్తామని తెలిపారు.రాష్ట్రంలో ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలతో క్యాబినెట్ సబ్‌కమి టీ సమావేశాన్ని ఏర్పాటుచేసి సమస్యలపై చర్చించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థికేతర డిమాండ్లన్నింటిని పరిష్కరించాలని, సాధారణ బదిలీలు మే, జూన్ నెలల్లో చేపట్టాలన్నారు.ఉద్యోగులు, పెన్షనర్లకు పే రివిజన్ కమిటీ సిఫార్సులను వెంటనే తెప్పించుకుని 51% ఫిట్‌మెంట్‌తో నూత న వేతనాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముజీబ్, మధు సూదన్ రెడ్డి, పుల్గం దామోదర్ రెడ్డి, చావ రవి, జి. సదానందం గౌడ్, ఎం.రాధాకృష్ణ, పి. యాదగిరి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పేట జిల్లా జిల్లా నూతనకమిటి ఎన్నిక



నారాయణపేట,మార్చి 12, ( నగర నిజం):ఐద్వా నారాయణపేట జిల్లా నూతన కమిటీని ఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా సదస్సులో మహిళా సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గారి సమక్షంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జి రాజేశ్వరి,సమ్రీన్ లతో పాటు 17మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కందికొండ గీత గారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజు రోజుకు దాడులు అత్యాచారాలు ,హత్యలు పెరిగిపోతున్నాయని అన్మారు .కేంద్రంలో బిజెపి అధికారంలో కి వచ్చాక మహిళలకు రక్షణ కరురువైందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమౌతున్నాయని విమర్శించారు. అనంతరం ఐద్వా జిల్లా కమిటి అధ్యక్షులుగా జి రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా సమ్రీన్, జిల్లా కమిటి సభ్యులుగా కవిత, రాధమ్మ,బాలమణి, అనుసూయ,ఆశమ్మ,లలిత,కృష్ణవేణి, అశలత,రూప, లక్ష్మమ్మ,కవిత, అనుసూయ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## స్మశాన వాటిక పహరి గోడ నిర్మాణానికి భూమి పూజ

• నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి.



నారాయణపేట మార్చి 12, (నగర నిజం ):నారాయణపేట జిల్లా లోని మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు సుర్యమోన్ రెడ్డి గారు,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిముద్ ఖురేసి బుధవారం మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఆట్టి కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖురేషి, మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గారు, జిల్లా నాయకులు సుర్య మోహన్ రెడ్డి గారు, పెద్ద చింతకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, మైనార్టీ సోదరులు, అందరు పాల్గొనడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని జిల్లా నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు బెల్లగుంది వీరన్న, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, గోవర్ధన్,రామకృష్ణ, టైసన్ రాఘవేంద్ర, చెన్నయ్య, ఆంజనేయులు,సత్తన్న, పెద్ద చింతకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి

• కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి



నారాయణపేట,మార్చి 12,( నగరనిజం):ఎండాకాలం మొదలవుతున్న సందర్భంగా కోటకొండ గ్రామంలో నీటి సమస్య లేకుండా గ్రామ కార్మికులు గ్రామంలో సమస్యలు తలెత్తకుండా ఏప్పటికప్పుడు సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కార్మికులకు సూచించారు కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి. గ్రామంలోని ముఖ్యమైన కాలనీలో నీటి సమస్యలున్న కొన్ని ప్రాంతాలను పరిశీలించి అది వెంబడే పేరు చేయాలని కార్మికులకు సూచించారు. ప్రజలకు నీటి ఆ సౌకర్యం రాకుండా చూడాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా ఎండాకాలం కాబట్టి నీటి ను జాగ్రత్తగా వాడాలని అనవసరంగా నీటిని వృధా చేయొద్దని అన్నారు. అలాగే మిషన్ భగీరథకు సంబంధించిన ఎ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

## వల్లంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మోక్షం ఎప్పుడు ?

• టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్



నారాయణపేట, మార్చి 12,( నగర నిజం ):నారాయణపేట జిల్లాకు కూతవేటు దూరంలో మూడు కిలోమీటర్లు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అంటున్నారు. కానీ వలసలకు నిలయమైన వలసలకు మారుపేరు నారాయణపేట జిల్లా. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా. నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం వల్లంపల్లి గ్రామానికి ఇప్పటివరకు బీటీ రోడ్డు మోక్షం లభిస్తుందని? ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు టిడిపి నారాయణపేట పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్. జిల్లాలో అధికారులు మారుతున్నారు. ప్రజా పాలకులు ఎమ్మెల్యేలు మారుతున్నారు తప్ప. వల్లంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మాత్రం రావడం లేదని ఆవేదన చెందారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు ఆ గ్రామం గుర్తొస్తుంది? మంత్రులు ఎమ్మెల్యేల పర్యటనలప్పుడు అప్పుడు అధికారులకు గుర్తొస్తుంది? కానీ రోడ్డు మాత్రం వాళ్ల కంటికి కనబడదు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న చిట్టెం రామ్మోహన్ రెడ్డి? ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అధికార ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి (కాబోయే మంత్రి పదవి అవకాశం అని ప్రచారం) అయినా ఆ గ్రామానికి రోడ్డు కోసం ఎదురుచూపులు తప్ప రోడ్డు మోక్షం లభించడం లేదని అన్నారు గోపాల్ యాదవ్. కాబట్టి ఇప్పటికైనా ఆ గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయాలని టిడిపి తరఫున ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్ కు డిమాండ్ చేశారు.

## విద్యార్థులు ఆకర్షణ గురికారాదు

• షి టీమ్ పోలీసులు




నారాయణపేట, మార్చి 11,( నగర నిజం):పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు బుధవారం సాయివిజయ నగర్ కాలనీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, విద్యార్థి దశలో ఆకర్షణ గురికారాదని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్స్ కాల్ రాంగ్ మెసేజెస్ మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... విద్యార్థులు చదువు పూర్తిగా కాకుండానే మధ్యలో ఆపేసి ప్రేమ, వ్యామోహం అంటూ తెలిసి తెలియని వయసులో ఆకర్షణకు గురై ప్రేమ పేరుతో లేచి పోవడం జరుగుతుంది. అలాంటి వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తున్నారని, వాళ్ళను దృష్టిలో ఉంచుకొని అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. పరీక్షలు పూర్తయిన తర్వాత కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ కావాలని, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, రీడింగ్ బుక్స్ మొదలగు వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, చైల్డ్ మ్యారేజస్ చేపించడం జరుగుతుంది. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశంలో హాజరైన చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నారాయణపేట,మార్చి 12,(నగర నిజం ): తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన సభకు హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌ"శ్రీ డా"వాకిటి శ్రీహరి మరియు నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి లు సహచర శాసన సభ్యులు అనంతరం గౌరవ గవర్నర్ గారు ఉభయసభలను ఉద్దేశించి బడ్జెట్ గురించి ప్రస్తావించారు.**

## ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఎంతో ఉపయుక్తం

• "కాంగ్రెస్ నాయకులు మెట్టు వెంకన్న".





నగర నిజం న్యూస్ మార్చ్ 12 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ కాంగ్రెస్అధ్యక్షుడు మెట్టు వెంకన్న తెలిపారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ బి జె ఆర్ నగర్ కాలనీవాసులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు వెంకన్న చేతుల మీదుగా బస్తీలోని వివిధ కుటుంబాల వారికి అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని పేదలను ఆదుకునే ప్రభుత్వమని, పేదల కోసం ఎన్నో ఉపయుక్తమైన పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వమని ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తున్న ప్రభుత్వమని కొనియాడారు. బి జె ఆర్ నగర్ కాలనీలోని కాలనీ వాస్తవ్యులైన చిందం మాధవి, కే. నరసింహ చారి, కే .జయదీప్తి, శ్రీనివాస్ కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయనిది కోసం దరఖాస్తు చేసుకోగా వారికి బుధవారం చెక్కుల రూపంలో 1,21 500 రూపాయల చెక్కులను మెట్టు వెంకన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నగరనిజం

13 గురువారం,మార్చి,2025

# గవర్నర్ ప్రసంగంలో 42 శాతం రిజర్వేషన్స్ పట్ల ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం హర్షం

- గాంధీభవన్లో రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం.. స్వీట్లు పంచుకున్న ఓబీసీలు



హైదరాబాద్ మార్చి 12 (నగరనిజం న్యూస్ )గవర్నర్ ప్రసంగంలో 42 శాతం రిజర్వేషన్స్ విద్య, ఉద్యోగ, రాజకీయల్లో కల్పించబోతున్నామని ప్రభుత్వం ప్రకటిండం పట్ల ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో గాంధీభవన్లో రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆదేశానుసారంగా కులగణన విజయవంతంగా చేయడం హర్షణీయమన్నారు. తెలంగాణ కులగణన దేశానికి ఆదర్శమని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో జనగణన లో కులగణన చేయటానికి బిజెపి ప్రభుత్వానికి ఇష్టం లేదని గత ఐదు సంవత్సరాలుగా తాత్సారం చేస్తూ దేశానికి ఎంతో అన్యాయం చేస్తుందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 18 శాతానికి కుదించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం పోయిన తర్వాత కెసిఆర్ కుటుంబం బీసీల జపం చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తూ ముందుకు పోతుందని, నిరుద్యోగులకు 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దాదాపు 55 లక్షల మంది పేదవారికి200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500ల కే గ్యాస్ సిలిండర్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, డ్వాక్రా సంఘాలకు సబ్సిడీ లోన్లు ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళీధర్ పోందర బుద్ధ శ్రీరాములు ఉదయపాత్రౌఉమాపతి , బృందావన్ నాయక్ , చిట్టూరి వేణు తదితరులు పాల్గొన్నారు

# పేద వధువు వివాహానికి వెస్సో చేయూత




పిడుగురాళ్ల, (పల్నాడు) మార్చి 12 (నగరనిజం న్యూస్ )బీపల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, కరాలపాడు గ్రామానికి చెందిన యలమర్తి వెంకటాచారి (61) స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో పురోహితుడిగా సేవలందించేవారు. గుండె సంబంధిత అనారోగ్య కారణంగా ఆయన అర్చక వృత్తిని మానుకున్నారు. అప్పుడప్పుడు వడ్రంగి పనికి వెళుతుంటారు.అయనకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. ఒక కొడుకు అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నాడు. ఆయన భార్య రెండు సంవత్సరాల క్రితం మరణించారు. మొదటి ఇద్దరు కుమార్తెల వివాహన్ని ఒంటరిగా ఆర్థిక ఇబ్బందులతో అతి కష్టం మీద చేయగలిగారు. వెంకటాచారి తన మూడో కుమార్తె చి. సుమతి వివాహాన్ని ఈ నెల 6వ తేదీన తమ పూరిల్లు ముంగిట జరుప నిశ్చయించి వెస్సో ఆర్థిక సహాయం అభ్యర్థించారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో వధువు తండ్రి వెంకటాచారికి 42,000/- వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలతో కుమార్తె వివాహం జరుపటానికి ఇబ్బంది పడుతున్న వెంకటాచారి కి ఆర్థిక సహాయం అందించి చి.సుమతిని ఆశీర్వదించిన గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# వాసవి అట్లాంటిస్ వారి ఆర్.ఎం.సి ప్లాంట్‌ను వెంటనే మూసి వేయాలి

- హై కోర్టులో ఆదేశాలు జారీ.. హర్షం వ్యక్తం చేసిన ది సిటిజన్స్ కౌన్సిల్






హైదరాబాద్ మార్చి 12 (నగరనిజం న్యూస్ )వాసవి అట్లాంటిస్ వారి ఆర్.ఎం.సి ప్లాంట్ ను వెంటనే మూసి వేయ వలసినదిగా హై కోర్టులో ఆదేశాలు జారీ చేసింది.ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని పదివేల మంది జనాభా ఉన్నటు వంటి రెండు కమ్యూనిటీలలోని ప్రజల అనారోగ్య సమస్యలకు వారు హాస్పిటల్లో పడుతున్న ఇబ్బందులను విని, పసి పిల్లలు వారి తల్లిదండ్రుల ఆవేదనను విని, వయోజన వృద్ధుల క్షేమం కోరి ప్రజల గొంతుకు మద్దతు తెలుపుతూ హై కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు హర్షం వ్యక్తం చేశారు. ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, హాల్ మార్క్ విసినియా గౌతమ్, మైహోం అవతార్ సుబ్బారెడ్డిలు గౌరవ హై కోర్టులో వేసిన పిటిషన్ నంబర్ 5702/ 2025 ద్వారా గత 3 సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు దుమ్ము దూళి, వాయువు, శబ్ద కాలుష్యంతో నానా తిప్పలు పడుతున్నను, స్థానిక నివాసుల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టినను, తలపెట్టిన కృషి గుర్తించనప్పటికి, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు స్తబ్దుగా ఉండి తమాషా చూడడం జరిగినను, గౌరవ హై కోర్టులో గత వారం మరియు ఈ వారంలో 2 రోజులు వాదోప వాదాలు విని ఈ తీర్పును వెలువర్చడం పట్ల జేస్తూ ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సంతోషం వ్యక్త చేశారు. ఇది ఒకరకంగా ప్రజల విజయంగా పేర్కొంటూ మున్ముందు ప్రజల సమస్యలను తీర్చడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

# అమ్డాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది






మొయినాబాద్,12(నగరనిజం) : ఆర్థికంగా పేద కుటుంబాలకు అనారోగ్యంతో ఉన్న వారికి ఉచిత వైద్య శిభిరాలుఎంతో దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి తనయుడు కాంగ్రెస్ జిల్లా నాయకులు రినీష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమ్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మహేందర్రెడ్డి తనయుడు పట్నం రినిష్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకోని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు, ముఖ్యంగా ఎండలను తట్టుకునేందుకు చల్లదనంతో ఉండాలని ఇందుకు తాగునీరు అధికంగా తీసుకోవాలని తెలిపారు. అమ్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన రావడం గ్రామస్తులను అభినందించారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలు వారి వారి కార్యక్రమాలు, పనులు నిర్వహించుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్డాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జి.నర్సింహ్మారెడ్డి, విశ్వకర్మ మాజీ అధ్యక్షులు నర్సింహ్మాచారి, నాయకులు మన్నె ప్రభాకర్రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ సునితమ్మ యువసేన నాయకుడు మాడి విక్రమ్ రెడ్డి, తూర్పు జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బాత్కు అంతయ్య,సామ చంద్రశేఖర్రెడ్డి, సామా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు
- దండుమైలారంలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సీఎచ్.బుగ్గరాములు డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గరాములు మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు మినహా మిగతా హామీలు అమలు కావడంలో పూర్తి నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. గ్యాస్ సబ్సిడీకి గ్యారెంటీ లేదన్నారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి లింకు చేయడం సరైంది కాదన్నారు. నూతన రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామని ప్రచారం తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క ఎండలతో పంటలు ఎండుతున్న ఇప్పటికీ రైతు భరోసా రైతులకు ఇవ్వడం లేదన్నారు. ప్రతి మహిళకు రూ. 2500 రూపాయలు ఇస్తామన్న మహిళా సాధికారిక పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2007లో దండుమైలారంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 70 మందికి ఇంటి పట్టాలు ఇచ్చినప్పటికి నేటికీ ఇంటి స్థలం చూపించడం లేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరిస్తుందన్నారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) నాయకత్వంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు లింగస్వామి, కాకి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లిలో ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన,"ఆలయ నిర్మాణ దాత ఎల్గని మహేష్ గౌడ్"



మొయినాబాద్,12(నగర నిజం):మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభోగంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం దాత ఎల్గని మహేష్ గౌడ్ , సతీమణి జ్ఞాపకర్థం, మహేష్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాలలో దేవతల గుడిలు మంచిగా ఉంటే మంచి వర్షాలు పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, ఎల్లమ్మ గుడి కోసం సుమారుగా 65 లక్షల నుండి 70 లక్షల వరకు సొంత డబ్బులతో అమ్మవారి దేవాలయం నిర్మించడం జరిగింది, కుటుంబ సభ్యులు, బోనాల ఉత్సవాలలో చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, కే ఎస్ రత్నం,ఎల్గని కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, రవి గౌడ్, శివ గౌడ్, అల్లం వెంకటేష్ గౌడ్, అల్లం సత్యనారాయణ గౌడ్, సంగం రమేష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్, సంగం వినాయక రావు,హనుమాన్ యూత్ సభ్యులు ఎల్లమ్మ తల్లి దగ్గర మూడు రోజుల నుండి భక్తులకి ఏ లోటు లేకుండా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు,ఈదుల కంటి రాముస్వామి.... ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు, ఇందులో యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, కావాలి ప్రేమ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాలటి రాజేష్, ముదిగొండ సురేష్ యాదవ్,నరసింహ రాజు గౌడ్, యాదగిరి యాదవ్, నరేందర్ రెడ్డి, నేర్ధం రాజు, పెండ్యాల రఘు,పెంటర్ అమర్, కావలి దర్శన్, ప్రభాకర్ రెడ్డి, కుమ్మరి ప్రవీణ్, వడ్ల వెంకటేష్,

# మక్తగూడ గ్రామానికి 20, ఇందిరమ్మ ఇండ్లు, అప్పారెడ్డి గూడ గ్రామానికి , 38 ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన ఎమ్మెల్యే ఈర్ల పల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిజం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కొత్తూరు మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు, నందిగామ మండల ,మక్తగూడ గ్రామానికి 20 ఇండ్లు మంజూరు. అప్పారెడ్డి గూడ, గ్రామంలో 38 ఇందిరమ్మ ఇళ్లకు పైలట్ ప్రాజెక్టు కింద బుధవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు అనంతరం గుణపంతో మట్టిని తవ్వారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, కొత్తూరు ఎంపీడీవో అరుంధతి, నందిగామ ఎంపీడీవో సుమతి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్, మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు అంబటి ప్రభాకర్, రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్, వడ్డే శేఖర్, మోడీ దర్శన్, ,సిద్దు గౌడ్, అప్ప రెడ్డి గూడ మాజీ ఉపసర్పంచ్ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్, లింగం, సురేష్, రామయ్య, మల్లేష్, నవపేట్ తేజ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

- ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక
- జాతీయ సాంస్కృతిక విభాగంలో విద్యార్థికి ప్రథమ బహుమతి



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : విద్యార్థులు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక అన్నారు. ఒరిస్సాలోని బరంపూర్ లో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నేనావత్ బలరాం చక్కని ప్రతిభ కనబరిచి సాంస్కృతిక విభాగంలో ప్రథమ బహుమతి పొందారు. ఈ నెల 3 నుంచి 9 వరకు ఒరిస్సాలోని బరంపూర్ యూనివర్సిటీ వేదికగా జరిగిన ఎన్ఎస్ఎస్ క్యాంపులో వివిధ రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థి బలరాంతో పాటు ఆరుగురు విద్యార్థుల బృందం రాష్ట్రం తరఫున శిబిరంలో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి అయిన బోనాలు, బతుకమ్మ ఆటపాట, పోతరాజు విన్యాసాలను ప్రదర్శించారు. ఈ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక విద్యార్థి బలరాంను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో, సాంస్కృతిక పోటీలలో రాణించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆటల పోటీలలో కూడా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు బలరాంకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్ రాకేష్ భవాని, డాక్టర్ రచన, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్ మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి హాజరైన మాజీ ఎంపిపి వై.రవీందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిజం .షాద్ నగర్ చౌరస్తాలోని మజీద్ లో బీఆర్ఎస్ నాయకుడు చిల్కమర్రి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, షాద్నగర్ మసీదులోని రంజాన్ పండుగ సందర్భంగా 30 రోజులపాటు ఉపవాసం చేస్తున్న సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి వై.రవీందర్ యాదవ్ మరియు బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు మోబిన్ ఘోరీ, అశోక్, మచ్చేందర్, రంగయ్య గౌడ్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చందు నాయక్, చంద్రశేఖర్, రంగయ్య, సాయి యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింటూ, వెంకట్రాంరెడ్డి, జూపల్లి శంకర్, నాయకులు వీరేశం గుప్తా, నక్కల వెంకటేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), బిలాల్, పర్వేజ్, అజహార్, సాధక్, చిలకమర్రి ఆనంద్, మహబూబ్, రహమత్ అలీ, అబ్బాస్, మినాజ్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# చేగూరు హిందూ దేవాలయాల కమిటీ సభ్యులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో హోలీ పండగ శాస్త్రబద్ధంగా అందరూ హిందూ బంధువులు చేసుకోవడం గురించి.కామ దహనంలో టైర్లు చెత్తాచెదారాలు పాడైన వస్తువులు వేయకూడదుహోలీని ధర్మశాస్త్రానుసారంగా ఆచరించండి !హోలీ పండుగ అనగా దుష్ట ప్రవృత్తిని మరియు చెడు ఆలోచనలను నాశనము చేసి సత్ ప్రవృత్తి మార్గమును చూపించే ఉత్సవము. హోలీ పండుగ రోజున సమిదలు (కర్రలను) అగ్నిలో సమర్పించడము వెనుక వాతావరణ మును శుద్ధిపరిచే వైశిష్ట్యమున్నది. శాస్త్రబద్ధంగా కామ దహనము ఒక యజ్ఞం వలె అగ్నిదేవుడికి ఆముదం కర్రలను లేదా యజ్ఞము చేయుట కొరకు ఉపయోగించే సమిధలను, ఆవు పిడకలు నెయ్యి ఇలాంటి వాటితో చేయుట. ఇలా చేయడం వలన వాయు కాలుష్యాన్ని నివారించిన వాళ్ళం అవుతాము ప్రకృతిలో సాత్విక తేజస్సు పెరుగుతుంది.ఇలాంటివి చేయకుండుట గుడ్లను కొట్టుకోవడం కందెన రాసుకోవడం కలుషితమైన రంగులను ఉపయోగించడము వీటన్నిటి ద్వారా శరీరానికి అలర్జీ లాంటి రోగాలు రావడం జరుగుతుంది. వీటి కారణంగా హోలీ అంటే ఎవరు ఇంటి నుంచి బయటకు రాకుండగా తలుపులేసుకుని కూర్చుంటున్నారు.ఎలా చేయాలి: శాస్త్రబద్ధంగా పువ్వులతో తయారైన రసము మరియు పసుపు నీళ్లు ఆవు పేడతో కలిపిన నీళ్లు మోదుగ పూల రసము గులాబీ పూల రసము ఇలా ఎన్నో రకాలైన శాస్త్రీయమైన కలర్లను తయారు చేసుకొని అలాంటి వాటితో హోలీ ఆడడం వల్ల మన గ్రామంలో మన సమాజంలో మనకు మంచి దైవీ గుణాలు సాత్వికమైన వాతావరణము ఏర్పడుతుంది అందరమూ కలిసికట్టుగా ఆనందో ఆనందోత్సవాలతో పండగ జరుపుకోవచ్చు.కాబట్టి వికృత చేష్టలను ఆపి శాస్త్రబద్ధంగా ధర్మబద్ధంగా హోలీని జరుపుకొని మనము మన మిత్రులము మరియు అందరం కలిసి జరుపుకుందాం.చేగూర్ గ్రామ హిందూ దేవాలయ కమీటీ అధ్యక్షులు జంపుల చెంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు ఎర్రోళ్ల జంగయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఠాకూర్ రఘు వీర్ సింగ్,సభ్యులు బుగ్గష్, సోలిపేట శేఖర్ గౌడ్, అన్నారం రాజు గౌడ్ , వడ్ల శేఖర్, బుయ్యని సాగర్ గౌడ్ , నవీన్, అరుణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు అసెంబ్లీ ఆవరణలో పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిజం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణలో భాగంగా బుధవారం అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కెసిఆర్ కు పుష్ప గుచ్చమిచ్చి స్వాగతం పలికారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు పార్టీ అధినేత, ప్రతిపక్ష నేతగా కెసిఆర్ హాజరు కావడం పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, మా పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కెసిఆర్ సిద్ధమయ్యారని భావనతో ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఎల్.ఆర్.ఎస్,చేసుకున్న వారికి 25%, రాయితీ

- స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్: డిఐజి మధుసూదన్ రెడ్డి





మేడ్చల్ మార్చ్ 12(నగరం నిజం)మేడ్చల్ పట్టణంలోని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ పై అధికారులు అవగాహన సదస్సును జిల్లా రిజిస్టర్ కార్యాలయం వద్ద నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2020 కంటే ముందు ఎల్ఆర్ఎస్ చేసుకున్నవారికి 25%. రాయితీ ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి మధుసూదన్ రెడ్డి చెప్పారు. అనాథరైజడ్ లేఔట్లలో ఎల్ఆర్ఎస్ చేసుకోకుండా, అమ్ముకుండా మిగిలిపోయిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చేసుకుని అమ్ముకునే విధంగా ప్రభుత్వం మరలా అవకాశం కల్పించిందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ చేయించుకోవడం ద్వారా దస్తావేజుల విలువ పెరుగుతుందని అన్నారు. ప్రజలకు డాక్యుమెంట్ రైటర్లకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ డిస్టిక్ రిజిస్టర్ సిహెచ్. అశోక్ కుమార్. జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం

- కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం: సర్దార్ పుటం పురుషోత్తమరావు





మేడ్చల్ మార్చ్ 12(నగర నిజం)మేడ్చల్ పట్టణం మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదుగాలని మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగదారుల సహకార సంఘం లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ల సమావేశం మయూరి రిసార్ట్ అత్వెల్లి మేడ్చెల్ జిల్లాలో సంస్థ చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్నూరు కాపు మహిళా మాక్స్ సంస్థ ఉన్నత కార్యనిర్వాహన అధికారి సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ అన్నారు మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం అని వారు ఎండనక వాననానక పకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు రాక మధ్య దళరీల చేతిలో మోసపోతున్నారు అని ఆయన ఆవేదన చెందారు మున్నూరు కాపు మహిళా మాక్స్ ద్వారా నేరుగా రైతుల దగ్గర ఉత్పత్తులను కోని నేరుగా వినియోగదారులకు అందించడం మధ్యదలారి వ్యవస్థ రూపుమాపే లక్ష్యంగా ఏర్పాటు చేసే లక్ష్యం తో ఏర్పడిందని అన్నారు కేంద్ర కార్యాలయం కీసరలో ఏర్పాటు చేయాలనీ ఇన్ లెట్ ద్వారా కల్తీ లేని నిత్యావసర వస్తువులను ఏప్రిల్ లో వినియోగదారులకు అందించే పని ప్రారంభించాలి అని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లు తీర్మానం చేశారు ఈ సందర్భంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, డైరెక్టర్ ఉప్పు పద్మ రవీందర్ వివాహ వార్షికోత్సవము ఘనంగా సంస్థ వైస్ చైర్పర్సన్ కల్లూరి కీర్తన హనుమంత రావు పటేల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డైరెక్టర్లలందరిని ఘనంగా సన్మానించారు కార్యక్రమములో.కడారు మహేశ్వరీ రమేష్ పటేల్,పోరెడ్డి జయ శ్రీనివాస్ పటేల్, మట్టి మంజుల బాలరాజు పటేల్, వేల్పుల మాదవి శ్రీనివాస్ పటేల్, చిందం ఇందిరా మహేందర్ పటేల్,ఆకుల రాధికా సతీష్ పటేల్,పర్వత సంధ్య సతీష్ పటేల్,మీడివెల్లి అన్న పూర్ణ సంపత్ పటేల్, ఉప్పు పద్మ రవీందర్ పటేల్,ఆవుల విజయ రామా రావు,అల్వారి శైలజ ప్రదీప్ పటేల్, ఇందూరి లత తురుపతి పటేల్, కోట్ల సింధూజ ప్రేమ్ కుమార్, పుటం శ్రీ దివ్య విజయందర్ పటేల్,బొజ్జ రాధికా రమేష్ పటేల్,మున్నూరు సావిత్రి జయపాల్ రెడ్డి,కొత్త ముక్తా బాయ్, కోట్ల వినోద్ జంద్రల్ మేనేజర్, మొగిలి దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

# మోత్కూల గూడ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



షాద్నగర్ ప్రతినిధ మార్చ్ 12 నగర నిజం నందిగామ మండలం, మోత్కూల గూడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా వారిని ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు రుక్మయ్య మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు.అదేవిదంగా దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలని విషయాలలో స్వయం అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రుక్మయ్య, లింబ్య, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పావని,అమ్మ ఆదర్శం పాఠశాల కమిటీ చైర్మన్ భాగ్యమ్మ , పావని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉప కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగళ్ళ ప్రశాంత్



మహేశ్వరం మార్చ్ 12 (నగరనిజం) :కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని రాష్ట్ర ఎంఆర్పిఎస్ కార్యదర్శి గట్టగల ప్రశాంత్, మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండో రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేపడతానని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు వెనకడుగు వెళ్తున్నారని వారు ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేయడం మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేయడమేనని వారు ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ ఎం ఎస్ పి అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ మాజీ మండల అధ్యక్షులు జంగాన్న మాదిగ మండల్ అధికార ప్రతినిధి ఆదిరాల స్వామి మాదిగ తిరుమల కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ గ్రీన్ మరియు పీస్ సంస్థ సంయుక్తంగా రైతు ఉత్పత్తిదారుల శిక్షణ కార్యక్రమం




జగదేవపూర్ మండలం, మార్చి 12,(నగర నిజం): మండల కేంద్రంలో డిజిటల్ క్రీం మరియు ఫ్రీ సంస్థ సంయుక్తంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని పీస్ సంస్థ జగదేవపూర్ నందు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రైతు ఉత్పత్తి దారుల సంఘాలు బలోపేతానికి అవసరమైన డాటా డిజిటైజేషన్ తో పాటు , ఈ సంస్థ లు వ్యాపార అభివృద్ధి కి మార్కెట్ లింకేజీల గురించి అవగాహన డిజిటల్ గ్రీన్ నుంచి యశోద వివరించారు. అదేవిధంగా రైతులు వారి ఎఫ్ఈఓ పరిధిలో రైతులు పండిస్తున్న పంటలకు పై అవసరమైన సలహాలు సూచనలను క్రాప్ అడ్వైసోరీస్ ద్వారా సులభంగా పొందేలా రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫార్మర్.చాట్ మరియు ఈ ఎఫ్ ఏ ఆర్ ఎం అప్లికేషన్ లపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. వాల్మార్ట్ సపోర్ట్ చేస్తున్న ఈ ఫామ్ ప్రాజెక్ట్ లో భాగంగా నిర్వహించడం.ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ సీనియర్ కోఆర్డినేటర్ సి యశోద పీస్ సంస్థ ప్రెసిడెంట్ నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కాటేదాన్‌లో కల్తీ రాయుళ్ల భరతం పట్టిన ఎస్ఓటి

- నిత్యావసర వస్తువులను కల్తీ చేస్తున్న కంత్రీగాళ్లు
- ఇద్దరు నిందితుల అరెస్ట్
- 20 రకాల కల్తీ నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్న రాజేంద్రనగర్ ఎస్ఓటీ టీమ్స్
- అక్రమార్కులకు అడ్డాగా మారిన కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి ప్రాంతాలు









రాజేంద్రనగర్, మార్చి 12(నగరనిజం ప్రతినిధి):కల్తీ రాయుళ్ల భరతం పట్టడానికి ఎస్ఓటీ పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా కల్తీ రాయుళ్ల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. నిత్యం ఎప్పుడూ ఒకచోట కాదేది కల్తీ కి అనర్హం అన్న చందంగా ఆహార వస్తువులను కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కంత్రీగాళ్లు. ఈ తరుణంలో రాజేంద్రనగర్ జోన్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న కల్తీ రాయుళ్ల చీకటి బాగోతాన్ని బట్ట బయలు చేశారు రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు. నిత్యావసర వస్తువులను కల్తీ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠా గుట్టును రద్దు చేసిన ఎస్వోటీ టీమ్స్.... ఇద్దరు నిందితులను అరెస్టు చేసి పెద్ద మొత్తంలో కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. కలకలం రేపిన ఈ ఘటన బుధవారం నాడు చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ ప్రాంతాన్ని అడ్డాగా చేసుకున్న కొందరు కంత్రీగాళ్లు.... ప్రజలు నిత్యం ఉపయోగించే ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారు. ఈజీ మనీ కి అలవాటు పడ్డ ఈ ముఠా.... ప్రముఖ బ్రాండ్ల పేరుతో ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతోంది. కాదేది కల్తీకి అనర్హం అన్న చందంగా బ్రూక్ బాండ్ రెడ్ లేబుల్ టీ పౌడర్, బ్రూక్ బాండ్ తాజ్ మహల్ టీ పౌడర్, వీల్ సర్ఫ్ పౌడర్, పారాషూట్ కొబ్బరి నూనె, కంఫర్ట్ కండిషనర్ లిక్విడ్, క్లినిక్ ప్లస్ హెయిర్ షాంపూ, కార్న్ పౌడర్, ఫాండ్స్ బాడీ లోషన్ సహా దాదాపు 20 రకాల వస్తువులను కల్తీ చేస్తున్నారు. అసలు పదార్థాలకు ఏమాత్రం తేడా లేకుండా ఈ ముఠా కల్తీ చేస్తున్నారు. ప్రమాదకరమైన రసాయనాలతో ఆహార వస్తువులను కల్తీ చేస్తున్న ఈ ముఠా.... వాటిని ఒరిజినల్ బ్రాండ్ల పేరుతో ప్యాకింగ్ చేసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అయితే కల్తీ రాయుళ్ల బాగోతంపై పక్కా సమాచారం సేకరించిన రాజేంద్రనగర్ ఎస్వోటీ టీమ్స్.... బుధవారం నాడు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎస్ఓటీ టీమ్స్... నిందితుల వద్ద నుండి 20 రకాల కల్తీ ఆహార వస్తువులతో పాటు ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తదుపరి విచారణ నిమిత్తం నిందితులను మైలార్ దేవుపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కంత్రీగాళ్లకు అడ్డాగా మారిన కాటేదాన్

రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్, మైలార్ దేవుపల్లి ప్రాంతాలు అక్రమార్కులకు అడ్డాగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాటేదాన్ పారిశ్రామిక వాడ తో పాటు మైలార్ దేవ్ పల్లి పరిధిలోని పలు ప్రాంతాలను అడ్డాగా చేసుకొని కొందరు అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అడపాదడపా ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించినప్పుడు ఎక్కడో ఒకచోట అక్రమార్కుల బండారం బయటపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అక్రమార్కుల భరతం పట్టడానికి పోలీసులతో పాటు సంబంధిత ఆయా శాఖల అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## త్రిశక్తి ఆలయానికి విరాళం అందజేసిన మెతుకు సాయిబాబా




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి,12,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం త్రిశక్తి ఆలయానికి 26 వేల రూపాయలు విరాళం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మెతుకు సాయిబాబా. అనంతరం కుటుంబం సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ కృష్ణ ,ఎల్ల ఎల్లేశం, ఎల్ల శ్రీనివాస్, ఎల్ల, వెంకటేశం, ఎల్ల మల్లేశం, శ్రీరామ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట సతీష్ రెడ్డి



అక్బర్ పేట భుంపల్లి మండలం, మార్చి ,12,(నగర నిజం): చిట్టాపూర్ గ్రామానికి చెందిన గొల్ల రవి-లత కూతురు వివాహానికి అక్బర్ పేటలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు,మంతురి శ్రీనివాస్, మంతురి నర్సింలు, నవాత్ నగేష్,కొత్తింఢ్ల నాగరాజు,జంగి సతీష్,జబ్బురు ప్రవీణ్,జంగి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సోలిపేట సుజాత రామలింగారెడ్డి



రాయపోల్ మండలం, మార్చి , 12,(నగర నిజం): తిమ్మకపల్లి గ్రామంలో రాయపోల్ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి తమ్ముడి కూతురు శారీ ఫంక్షన్ మరియు కొడుకు దోతి ఫంక్షన్ కి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి .ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల మల్లేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ వార్డు నెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల వేణుగోపాల్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ, గ్రామ మాజీ వార్డు నెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గుండాల మల్లేష్ జన్మదిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపి వారితో కేక్ కట్ చేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాల వెంకటేష్.గుండాల మల్లేష్. గుండాల శేఖర్. గుండాల యాదగిరి.గొల్లపల్లి రాము. మొగిలిగిద్ద అశోక్.గుండాల కుమార్. ఎర్రోళ్ల సిద్దు. బండ అశోక్ . గుండాల శ్రీను. గుండాల శ్రీకాంత్. గుండాల శేఖర్. మరియు గుండాల అనిల్ ( యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాద్నగర్) పాల్గొన్నారు.

## వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన భేతి సంజీవరెడ్డి



మర్కుక్ మండలం, మార్చి, 12,(నగరనిజం): పాములపర్తి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు భేతి సంజీవరెడ్డి తన కుమారుని వేదాన్ష్ రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. కెసిఆర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## చెరువు మాదారం అంకమ్మ తల్లిని దర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

- జాతర సందర్భంగా గ్రామస్తుల వినతి మేరకు పరిశీలన
- హెూలీ నుండి మొదలుకానున్న జన జాతర



ఖమ్మం : మార్చి 12, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో కొలువై ఉన్న అంకమ్మ తల్లి దేవాలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి గ్రామస్తులతో చర్చించారు. గత కొన్ని ఏళు ్లగా దేవాలయ ఆలయ పాలన జాతర వంటి కార్యక్రమాలు గ్రామానికి చెందిన ఒక కుటుంబం నిర్వహిస్తుందని దేవాలయానికి సుమారు రెండు ఎకరాల భూమి కూడా ఉన్నదని గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాలపై స్పందించిన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈ వెంకటేశ్వరరావు నేలకొండపల్లి ఈవో శ్రీకాంత్ లు జాతర ముగిసిన తర్వాత గ్రామస్తులు భక్తులు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కార్యాలయంకు వచ్చి లిఖితపూర్వకంగా తెలియపరచాలని ఆ మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఈ విషయంపై స్పందించిన అధికారులు దేవాలయాన్ని సందర్శించిన మాట వాస్తవమేనని జాతర ఐదు రోజులు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందని భావించి జాతర తర్వాత పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.




## బస్ డిపో రోడ్ నందు నూతనంగా హాట్ స్పాట్ కేఫ్ (హెూటల్) ను ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్



ఖమ్మం : మార్చి 12, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం జిల్లా 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకురాలు షేక్ చాంద్ బేగం అల్లుడు షేక్ జానీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాట్ స్పాట్ కేఫ్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హాట్ స్పాట్ ప్రొప్రైటర్ షేక్ జానీ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో పాల్గొని ఉపవాసం ఉన్న మైనార్టీ పెద్దలను, సోదరులను అలింగనం చేసుకుని ఒక్కపొద్దు విడిపించిన యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, ఎండి ఆశ్రీఫ్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు) బాణాల లక్ష్మణ్, గుడవర్తి శీను, ఎక్స్ మేయర్ పాపలాల్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ మరియు 44వ డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి జగదీష్ మరియు హాట్ స్పాట్ యాజమాన్యం తుమ్మల యుగేందర్ కి మరియు వచ్చిన కార్పోరేటర్స్ అందరికీ గౌరవంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కేఫ్ ను పనులు మొదలుపెట్టిన దగ్గర నుండి ఇవాల్టి దాకా దగ్గరుండి ఇప్పటివరకు అన్ని పనులను చూసుకొని మాకు ఇంత మంచి సెంటర్ లో బిజినెస్ చేసుకోవడానికి కారకులైన మా 44వ డివిజన్ యంగ్ డైనమిక్ లీడర్ గుడిపూడి జగదీష్ కి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## డా .కేర్ హెూమియోపతి' ఉచిత మెడికల్ క్యాంప్.




ఖమ్మం : మార్చి 12, ( నగర నిజం బ్యూరో ):స్థానిక చర్చ్ కాంపౌండ్ సెంటర్ గాంధి పార్క్ గ్రంథాలయ ఆవరణలో బుధవారం నాడు 'డా కేర్ హెూమియోపతి' ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు . ఈ క్యాంపులో సుమారు వంద మందికి పైగా పార్క్ , గ్రంథాలయం విజిటర్స్ కి, చుట్టుపక్కల వ్యాపారస్తులకు ఫ్రీగా బిపి , షుగర్ మొదలగు పరీక్షలు చేసి ఉచితంగా హెూమియోపతి మందులు పంపిణీ చేశారు . అనంతరం డాక్టర్ షేక్ అష్రఫ్ఉద్దీన్ మాట్లాడుతూ డా కేర్ సంస్థ సిఎండి డా ఏఎం రెడ్డి సహకారంతో పట్టణ వ్యాప్తంగా ఉచితంగా క్యాంప్ లు నిర్వహిస్తూ వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు . మా హెూమియోపతి మందుల ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి పరిస్కారం లభిస్తుందన్నారు . ఈ క్యాంప్ ఏర్పాటు లో సహకరించిన గ్రంథాలయ సిబ్బందికి డా కేర్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . వారితో పాటు క్యాంపు లో ఖమ్మం బ్రాంచ్ పిఆర్ఓ సిహెచ్ వెంకటేశ్వర్లు , ఫార్మాసిస్ట్ ఆశ కుమారి , సుజాత తదితరులు పాల్గొన్నారు .

## మొనెస్టర్ బీస్ట్ యూనిసెక్స్ జిమ్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్






ఖమ్మం : మార్చి 12, ( నగర నిజం బ్యూరో ): నగరం 35 వ డివిజన్ మోతి నగర్ లో మొనెస్టర్ బీస్ట్ యూనిసెక్స్ జిమ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి కాలంలో వ్యాయామం తప్పనిసరి అయినదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కోసం వ్యాయామాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ట్రైనర్ కం న్యూట్రిషన్స్ట్ మాణిక్యాల ప్రవల్లిక ఉదయ్ నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదూరి సైదారావు మహమ్మద్ ఆశ్రీఫ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కాటేదాన్ లో మైలార్ దేవ్ పల్లి పోలీసుల నాకాబందీ

- సీఐ నరేందర్ ఆధ్వర్యంలో కాటేదాన్ పారిశ్రామిక వాడలో పోలీసుల విస్తృత తనిఖీలు
- కిరాణా షాపులు, వ్యాపార సముదాయాలను జల్లెడ పట్టిన పోలీసులు
- అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ నరేందర్ సూచన







రాజేంద్రనగర్, మార్చి 12(నగరనిజం ప్రతినిధి):మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ నరేందర్ తీవ్రంగా హెచ్చరించారు. కాటేదాన్ పారిశ్రామిక వాడతో పాటు, మైలార్దేవ్పల్లి ప్రాంతాల్లో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు తెలిస్తే పోలీసుల దృష్టికి తేవాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు మైలార్ దేవ్ పల్లి సీఐ నరేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం రాత్రి కాటేదాన్ లోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పెట్టుకొని నాకా బంది నిర్వహించిన పోలీసులు... ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. మరోవైపు కిరాణా దుకాణాల నుండి మొదలుకొని వివిధ వ్యాపార సబుదాయాలను జల్లెడ పట్టిన పోలీసులు.... నిషేధిత గుట్కా, గంజాయి అమ్మకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇన్స్పెక్టర్ నరేందర్.... ప్రజల సంక్షేమమే పోలీసుల ధ్యేయమని ప్రకటించారు. మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక శక్తులు కనిపించినా, ఎక్కడైనా తమ దృష్టికి వచ్చినా ప్రజలు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ సూచించారు. కాటేదాన్ పారిశ్రామిక వార్డులు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు బ్రతుకుతెరువు కోసం వచ్చి నివసిస్తుంటారని, అలాంటి వారిలో అసాంఘిక శక్తులు కూడా లేకపోలేదని ఆయన ప్రజలను హెచ్చరించారు. అందువల్ల ప్రజలు తమ నివాసాలను అద్దెకు ఇచ్చేటప్పుడు వారి పూర్తి వివరాల తో పాటు ఆధార్ కార్డులను తీసుకోవాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నరేందర్ తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా నిషేధిత గుట్కా, గంజాయి క్రయవిక్రయాలు సాగిస్తే తాటతీస్తామని సీఐ నరేందర్ హెచ్చరించారు.

### సరైన పత్రాలు లేని పలు వాహనాలు సీజ్

నాకాబంది లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి : తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 12 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచి, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలను క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలను విద్యాశాఖ కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి, విశ్వేశ్వర్ లతో కలిసి విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఐఏఎస్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పెంచేందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తే అందుకు బాగుంటుందని, ఉపాధ్యాయుల అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అందుకు ఏ విధమైన మార్పులు చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది, అందుకు ముఖ్యంగా ఉపాధ్యాయుల పాత్ర ఎలా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం నమ్మకం కల్పించేందుకు ఏ విధమైన మార్పులు అవసరమని, అందుకు ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం అవసరం అవుతుందనే అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వివిధ అంశాలపై సలహాలను అందించారు. ఇంతకుముందు రంగపూర్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బోధన పద్ధతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, వంగూరు మండల విద్యాశాఖ అధికారి మురళి మనోహరచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి

- పేదలకు సైతం...కార్పొరేట్ వైద్యం
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి, 12,(నగర నిజం): ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపుతో పేదల నుండి సంతోషం వ్యక్తం అవుతుండగా, సీఎం రిలీఫ్ ఫండ్ పరిహారంతో పేదలు కార్పొరేట్ వైద్యం పొందేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు రోగులకు మౌలిక వసతుల కల్పనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టి సారించి చక్కటి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా వైద్యులు, వైద్య సిబ్బందిలో మార్పు తెచ్చే విధంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ప్రక్షాళన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుఖేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు గుంటూకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, అస్గర్, జగ్గయ్యగారి శేఖర్, వూడెం శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ దర్గాలో బిఆర్ఎస్ నాయకుల ఇఫ్తార్ విందు

- హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలగనమోని మురళి యాదవ్, ఎమ్మె సత్యనారాయణ



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిరం మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలగనమోని మురళి యాదవ్, ఎమ్మె సత్యనారాయణ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ నాయకులు కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ, జహంగీర్ పీర్ దర్గాలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ముస్లింలకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన దీక్ష చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, మాజీ అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, మాజీ సర్పంచ్ కాట్నరాజు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి బి రాజు, నాయకులు రషీద్,తస్లీమ్, నవాజ్, అనీఫ్, అజ్జు, గోపాల్ నాయక్, యాదయ్య, కాట్న పాండు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమాకులలో తల్లి కూతురు అదృశ్యం

- శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త
- గత కొంతకాలంగా పాలమాకుల లోని రాజీవ్ గృహకల్ప గృహ సముదాయంలో నివాసముంటున్న చత్తీస్ ఘఢ్ వాసులు





రాజేంద్రనగర్, మార్చి 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ వద్ద తల్లి కూతురు అదృశ్యం మిస్టరీగా మారింది. అదృశ్యమైన మహిళ చత్తీస్గడ్ ప్రాంతానికి చెందిన శివకుమారి (30) భాస్కర్ తో పాటు ఆయన కూతురు లాభ్యా భాస్కర్ (2) గా పోలీసులు గుర్తించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... చత్తీస్గడ్ ప్రాంతానికి చెందిన బబ్లు భాస్కర్ అతని భార్య శివకుమారి భాస్కర్ తమ ముగ్గురు పిల్లలతో కలిసి బతుకుదెరువు కోసం ఇటీవల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ ప్రాంతానికి వలస వచ్చారు. ఈ మేరకు స్థానిక రాజీవ్ గృహకల్ప నివాస సముదాయంలో నివాసం ఉంటూ కూలీ నాలీ చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్చి 10వ తేదీ సోమవారం నాడు బబ్లు భాస్కర్ యధావిధిగా తాను కూలీ పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. అయితే ఇంటికి వచ్చేసరికి అతని భార్య శివకుమారి భాస్కర్ తో పాటు రెండేళ్ల చిన్న కూతురు లాభ్యా భాస్కర్ ఇంట్లో కనిపించలేదు. దీంతో భార్య బిడ్డ కోసం ఎంత వెతికిన ఫలితం లేకపోవడం తో బబ్లు భాస్కర్ బుధవారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. భర్త బబ్లు భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. తప్పిపోయిన సమయంలో శివకుమారి భాస్కర్ అయిదు అడుగుల ఎత్తు, చామన చాయ రంగు తో తెలుపు రంగు దుస్తులు ధరించి ఉన్నట్లు భర్త ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ చెప్పారు. ఎక్కడైనా వీరి ఆచూకీ లభిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు.




## చెట్టుపై నుండి జారిపడి వ్యక్తి మృతి

- బహదూర్ గూడ లో ఘటన



రాజేంద్రనగర్, మార్చి 12(నగరనిజం ప్రతినిధి):పొలం వద్ద చింతచెట్టు పై నుండి కాలుజారి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్ గూడ లో చోటుచేసుకుంది. చింతచెట్టు పైకి ఎక్కి చింతపండు రాల్చుతుండగా కొమ్మ విరగడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.సీఐ కథనం ప్రకారం.... ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మండలం లోని బహదూర్గుడ గ్రామానికి చెందిన కుమ్మరి కిష్టయ్య (57) అనే వ్యక్తి మంగళవారం నాడు తమ వ్యవసాయ పొలం వద్ద చింత చెట్టు పైకి ఎక్కి చింతపండు రాల్చేందుకు ప్రయత్నించాడు. అయితే ఆకస్మాత్తుగా కొమ్మ విరగడంతో కాలుజారి కింద పడ్డ కిష్టయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నగరం లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే కిష్టయ్య చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. ప్రమాదవశాత్తు పాలు సార్ కిందపడడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన తెలిపారు. బుధవారం నాడు పోస్టుమార్టం అనంతరం కిష్టయ్య మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## ప్రవేట్ అంబులెన్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- హాజరైన మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం : మార్చి 12, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం మామిళ్లగూడెం లోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జరిగిన అంబులెన్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరైనారు.సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మైదుల్ కార్యవర్గం రఫీ శ్రీకాంత్ బాబు మహేష్ ఎర్ర బాల గంగాధర్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి -ఏబివిపి-



హైదరాబాద్ /నగర నిజం : విద్యారంగ అభివృద్ధికి తగినంత నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, ఎబివిపి హైదరాబాద్ మహానగరం ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి హైదరాబాద్ మహానగర కార్యవర్గ సభ్యుడు

**బొడిగె రేవంత్ గౌడ్ మాట్లాడుతూ....**

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 15% నిధులు విద్యారంగానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చి, కేవలం 7% నిధులు మాత్రమే కేటాయించిందని, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని ఆరోపించారు. చిన్న రాష్ట్రాలు సైతం 12-13% నిధులు కేటాయిస్తుంటే, తెలంగాణలో తగినంత నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు.తెలంగాణలో 90% మంది విద్యార్థులు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందినవారేనని, వీరు ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని తెలిపారు. అయితే సుమారు 8000 కోట్లు పెండింగ్‌లో ఉండటంతో, పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని విమర్శించారు. ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువును మధ్యలోనే మానేస్తున్నారని, పూర్తిగా చదివిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చాయని, పలువురు యాజమానులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిన బడ్జెట్ కేటాయించక, ప్రైవేట్ యూనివర్సిటీల మాదిరిగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఉదాహరణగా, కాకతీయ విశ్వవిద్యాలయానికి 380 కోట్ల బడ్జెట్ అవసరమైతే, ప్రభుత్వం కేవలం 120 కోట్లు మాత్రమే మంజూరు చేస్తోందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలో 83 మంది గురుకుల విద్యార్థులు మరణించినా, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కామన్ మెనూ విధానం పూర్తిగా విఫలమై, పలు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు ఉండగా, 2598 ఖాళీగా ఉన్నాయని, ఐటీఐ, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల్లో ఇప్పటికీ గెస్ట్ లెక్చరర్లే ఆధారంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరించిందని, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మౌనం పాటించిందని అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించి, పెండింగ్ ఫీ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి, నిరుద్యోగ సమాజం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఏబివిపి నగర కార్యదర్శి రోహిత్, కార్యకర్తలు సుర్వి చరణ్, అరుణ్, రఘువీర్ చారి, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ హైస్కూల్లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

- న్యాయవాది అయ్యప్పఘనంగా సన్మానం





నారాయణపేట,మార్చి 12, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రతిభా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను మరికల్ న్యాయవాది అయ్యప్ప ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీ సురిటి చంద్రశేఖర్ .గ్రామ పెద్దలు శ్రీ సతీష్, స్వామిగారు . పాఠశాల కరస్పాండెంట్ శ్రీ హనుమంత్ రెడ్డి పాఠశాల .ఉపాధ్యాయ బృందం .తదితరులు పాల్గొన్నారు.

## 14న మద్యం దుకాణాలు బంద్



నారాయణపేట,మార్చి 12, (నగర నిజం ): ఈనెల 14న దుకాణాలు బందు కానున్నాయి. హోలీ పండుగ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని పోలీస్ శాఖ వెల్లడించింది. రోజున మద్యం సేవించి బహిరంగ ప్రదేశంలో అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ శాఖ హెచ్చరించింది. పండగ రోజున రోడ్లపై గుంపులు గుంపులుగా ఉండకూడదని, ర్యాలీలు నిర్వహించకూడదని పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మేకం దాడిలో ఆవు దూడ మృతి

● పరిశీలించిన ఫారెస్ట్ అధికారి



నారాయణపేట,మార్చి 12,( నగర నిజం ):నారాయణపేట మండలం పిల్లిగుండ్ల తాండ గ్రామ పంచాయతీ పాతతాండలో రాత్రి వేళల్లో రైతు పేరు గాంగ్య నాయక్ తండ్రి సోమ్లా నాయక్ పొలం దగ్గర కట్టిన ఆవులు ఎద్దులు ఆవు దూడ పైన మెక్కం( పులి ) ఆవు దూడ పైన దాడి చేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఫారెస్ట్ ఆఫీసర్ మల్లేష్ అధికారికి సమాచారం ఇచ్చారు. విచారణ చేయగా రాత్రి పూట వచ్చి ఆవు దూడ పైన దాడి చేయడం జరిగింది కావున ప్రభుత్వ పరంగా రైతుకు నష్ట పరిహారం ఇవ్వాలని ఫారెస్ట్ ఆఫీసర్ మల్లేష్ పరిశీలించారు. రైతుకు దైర్యం ఇవ్వడం మరియు మీకు నష్ట పరిహారం వస్తుంది....

# సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సదస్సు




ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం సమీపంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డీఆర్డీఓ శాస్త్రవేత్త మురళి మోహన్ గాదె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిగ్రీల సంపాదన కంటే నైపుణ్యాలు, ప్రతిభ యొక్క ప్రాముఖ్యతను, విద్యారంగంలో దీర్ఘకాలిక విజయానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అవసరమైన సామర్థ్యాల ప్రాముఖ్యతను ఆయన తెలియజేశారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు దృష్టి పెడితే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేకర్ బాబూ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేధస్సును ఇస్తాయని, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ జి.భగత్ అభినందించారు. ముఖ్యంగా మెకానికల్ విభాగం నందు ప్రధానంగా ప్రాజెక్టు ఎక్స్‌ఫో నందు ప్రదర్శించిన రోబో లైన్ ఫాలోవర్ ల్యాండ్ స్లైడింగ్ అల్లారం సిస్టం విద్యార్థులందరి ఎంతగానో ఆకర్షించింది. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ వెంకటేశం, మారగొని డాక్టర్ లక్ష్మీదేవి, ప్రొఫెసర్ నర్సింహ, ఎచ్ఓడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారీస్ ఫీజు చెల్లించిన వారికి మున్సిపల్ కమిషనర్ ప్రొసీడింగ్ అదజేత.



మెదక్ బ్యూరో/నగర నిజం:: తూప్రాన్: మున్సిపల్ కార్యాలయంలో ఎల్లారీస్ ఫీజు చెల్లించిన వారికి మున్సిపల్ కమిషనర్ ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది. కావున ఎన్ఆర్ఎస్ కు అప్లికేషన్ చేసుకున్న వారు ఈనెల 31 లోపు రుసుమును చెల్లించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అని తూప్రాన్ మున్సిపల్ కమీషనర్ మీడియాతో తో తెలిపారు .

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

● జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం యాచారం మండల పర్యటనలో భాగంగా ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్యతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో కనీసం సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. 100 శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరాన్ని, జెడ్పీ అతిథి గృహాన్ని పరిశీలించారు.

# ‘ ఆరుట్ల గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి ‘

● గ్రామాభివృద్ధిలో ఎమ్మెల్యే సహకారం మరువలేనిది

● కాంగ్రెస్ రాష్ట నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

● మహారాజ్ యూత్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : ఆరుట్ల గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరుట్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు బుధవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న మహారాజ్ యూత్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరుట్ల గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వివరించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ, బుట్టి కృష్ణ, కోరె బాబు, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, నాయకులు కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, వస్పరి కుమార్, నూకం బాలరాజు, నూకం మల్లేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి ‘

●● హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు

కురుమిద్దలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : చదవడానికి అభిరుచి, ఆసక్తి అవసరం అని గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కురిమిద్ద ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతు... చుదువులో బలహీనతలు తెలుసుకొని చదువుకున్న వ్యక్తులే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. ఆసక్తితో, ప్రణాళికతో చదువుకోవాలని తద్వారా కన్న తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని కోరారు. ఇతర ఆలోచనలు చదువుకు ఆటంకం కలిగిస్తాయని వాటి నుండి బైటికి రావాలని తెలిపారు. పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవడం వలన మీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లినవారు జీవితంలో రాణిస్తారని వారు అన్నారు. విద్య, విజ్ఞానంతో గౌరవం పెరుగుతుందని, అది డబ్బుతో కొనలేనిదని వారు తెలిపారు. అంబెద్కర్ లాంటి వ్యక్తికి ప్రపంచంలో ఇంత గుర్తింపు లభించటానికి వారికి ఉన్న విజ్ఞానమే కారణమని వారు అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన దండే మల్లేష్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పరీక్షా సామగ్రిని సీఐ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, గ్రీన్ ఫార్మా ఎస్ఐ తేజం రెడ్డి, గ్రామస్థులు బాలరాజు, శ్రీనివాస్, వెంకటేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, స్వప్న, అశోక్, రాణి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం

● టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ



హైదరాబాద్:మార్చి12రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహ హామీ ఇచ్చారు.బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డల గొంతుక కవితక్క

● కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కర్ణం కిషోర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 12 నగర నిజం: తెలంగాణ ఆడబిడ్డల గొంతుక మరుగున వేయబడ్డ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవీధులలో సగర్వంగా నిలబెట్టిన తెలంగాణ సాంప్రదాయాలను



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పూన పరిచయం చేసే బృహత్కార్యాన్ని కొనసాగిస్తున్న పోరాట శీలి.. బతుకమ్మ పండుగ విశిష్టతను జాగృతి ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన దిశాలి.. ప్రజా ప్రతినిధిగా తన నియోజకవర్గానికె పరిమితం కాకుండా తెలంగాణ ప్రాంతంలోని అనేక క్లిష్ట సమస్యల సాధనకు కృషి చేస్తున్న స్ఫూర్తి దాత.. తెలంగాణ బతుకమ్మ నిజాంబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందిన మీరు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్కకు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణం కిషోర్.

# అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

● జర్నలిస్టు శ్రీనివాస్ అకాల మరణం బాధాకరం

● రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి

● జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబానికి రూ.11 వేల ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన విశాలాంధ్ర విలేకరి శ్రీనివాస్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. బుధవారం జర్నలిస్టుల ద్వారా విషయం తెలుసుకున్న రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒదార్చి తమ వంతుగా రూ.11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... శ్రీనివాస్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జర్నలిస్టు రంగంలో తన సేవలు మరువలేనివని కొనియాడారు. నిజంగా శ్రీనివాస్ నిరాడంబరంగా తన జీవితాన్ని కొనసాగించాడని తెలిపారు. తన కలం నుండి జాలువారే ప్రతి అక్షరాన్ని సైతం సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా జర్నలిజం వృత్తిని కొనసాగించాడని తెలిపారు. విలువలతో కూడిన జర్నలిజం వృత్తిని కొనసాగించాడని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని తమ వంతుగా అండగా నిలుస్తామని చెప్పారు. కష్టాల్లో, ఆపదలో ఉన్నవారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మానవతావాధులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన వంగేటి లక్ష్మారెడ్డిని పలువురు జర్నలిస్టులు అభినందించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

# సిల్వర్ ప్లేట్ మల్టీ కుజైన్ రెస్టారెంట్ లో రుచికరమైన జాఫ్రాణి చికెన్ అండ్ మటన్ హలీం లభ్యం



నాగోల్ / నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి సాయి నగర్ రోడ్ నెంబర్ 1లోని సిల్వర్ ప్లేట్ మల్టీ కుజైన్ రెస్టారెంట్ లో ప్రొప్రైటర్ మొహమ్మద్ కైసర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన హలీం సెంటర్ లో రుచికరమైన జాఫ్రాణి చికెన్ అండ్ మటన్ హలీం లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద రుచికరమైన జాఫ్రాణి చికెన్ అండ్ మటన్ హలీం సుచి శుభ్రతతో అనుభవజ్ఞులైన చెఫ్స్ తో స్వచ్ఛమైన నెయ్యితో కాజు, పిస్తా మిశ్రమాలతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ జాఫ్రాణి చికెన్ హలీమ్, మటన్ హలీమ్ విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఇంత మంచి రుచి ఎక్కడ లేదని పేర్కొన్నారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. అలాగే మా వద్ద అన్ని రకాలైన బిర్యానీ, బేకరీ ఐటమ్స్, స్నాక్స్ ఇరానీ చాయ్ సరికొత్త రుచులతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలు మా రుచిని ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9985084499నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తామని, మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఎంఎస్ బిరియాని కార్నర్ హలీం సెంటర్ లో రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం లభ్యం



మల్లాపూర్/ నగర నిజం : మల్లాపూర్ ఎంఎస్ బిరియాని కార్నర్ ప్రొప్రైటర్లు రహిమాన్ షరీఫ్, మహమ్మదీ షరీఫ్, షారిక్ షరీఫ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎమ్మెస్ హలీం సెంటర్ లో రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ షారిక్ షరీఫ్ మాట్లాడుతూ మా వద్ద రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం సుచి శుభ్రతతో అనుభవజ్ఞులైన చెఫ్స్ తో స్వచ్ఛమైన నెయ్యితో కాజు, పిస్తా మిశ్రమాలతో ఒక ఎగ్ తో, అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. అలాగే హలీం తో పాటు డబల్ కా మీఠా కూడా లభిస్తుంది అని తెలిపారు. అదేవిధంగా మా వద్ద అన్ని రకాలైన బిర్యానీ, చైనీస్ ఫాస్ట్ ఫుడ్, స్నాక్స్, ఇరానీ చాయ్ సరికొత్త రుచులతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలు మా రుచిని ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 6303534745
నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తామని, మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఉప్పల్ మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం లభ్యం




ఉప్పల్/నగర నిజం : ఉప్పల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 867 దగ్గర ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ లో ప్రొప్రైటర్ హసన్ బిల్ సాలం నేతృత్వంలో ఏర్పాటు చేసిన మాస్టర్ చెఫ్ హలీం సెంటర్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ హసన్ బిల్ సాలం మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన చికెన్ అండ్ మటన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. మా దగ్గర నార్మల్ చికెన్ అండ్ మటన్ హలీం లభిస్తుందని, అట్లాగే చికెన్ 65 ఒక ఎగ్ తో స్పెషల్ చికెన్ అండ్ మటన్ హలీం లభిస్తుందని అన్నారు. అదే విధంగా హలీంతో పాటు చైనీస్ ఫాస్ట్ ఫుడ్, మొగులాయి, మంది, అన్ని రకాలైన బిర్యాని, బేకరీ ఐటమ్స్, స్నాక్స్, ఇరానీ చాయ్ సరికొత్త రుచులతో లభిస్తాయని అన్నారు. గత 13 సంవత్సరాలుగా ఇక్కడ హలీం విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9849141853 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తున్నామని, ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని కావున మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నాయకులు మండల పరిధిలోని కేఎల్ఆర్ కృషితో కొత్తగూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



కందుకూరు,(నగర నిజం),మార్చి 12 : మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిఎన్ఆర్జిఎస్ నిధుల కింద 5లక్షల మంజూరు చేయించడం జరిగింది.అట్టి నిధులతో కొత్తగూడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుండి సుమారు 100 మీటర్ల వరకు ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు సిసి రోడ్డు నిర్మాణపు పనులను బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని వారు తెలియజేశారు.గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజా ప్రభుత్వంలో పరిష్కారం అవుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి,సౌడపు శేఖర్ గౌడ్,మహ్మద్ ఖదీర్,బొక్క హనుమంత్ రెడ్డి, సామ పాండురంగారెడ్డి,దేవేందర్ రెడ్డి, కుమ్మరి కృష్ణయ్య,కుమ్మరి అంజయ్య, నరేందర్ రెడ్డి,శంకర్ గౌడ్,దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

## ఎబివిపి నాయకులు భాను ప్రసాద్



కందుకూరు (నగర నిజం),మార్చి 12 : బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఎబివిపి కందుకూరు టౌన్ సెక్రటరీ డిల్లి భాను ప్రసాద్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు.వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు.చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13 శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90 శాతం మంది విద్యార్థులు బిసి,ఎస్సీ,ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరు కూడ ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని మండి పడ్డారు.ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని,ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడ పొందలేక పోతున్నారన్నారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలే విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు.అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు.ఉదాహరణకు కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు అని ఆయన తెలియజేశారు.గురుకులాల్లో ఈకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు.ఈమరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని,రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు.చాలా వరకు గురుకులాలు,డిగ్రీ కళాశాలలు,ఐటిఐ కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70 శాతం ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50 శాతం ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు విసిలను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీలకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఐటిఐ వృత్తి విద్యా కళాశాలలు,పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయంలో అనేక హామీలు,గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేట ముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు.గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు.యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు.
వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థి,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిలు నరసింహ,అమరేందర్ లు పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE